ప్రాచీన కాలంలో రాళ్ళు, రప్పలు, అల్చిప్పలు మన మనీగా చెలామణీ అయ్యాయంటే మనం నమ్మగలమా?

నమ్మలేం కానీ నమ్మక తప్పదు. పసిపిక్ సముద్ర ప్రాంతానికి చెందిన యాప్ తెగ ప్రజలు రాళ్ళ ముక్కల్ని డబ్బుగా వుపయోగించేవారు. మెక్సికోలో చిన్న రాగి గొడ్డల్ని మనీగా వుపయోగిస్తే,19 వ శతాబ్దంలో ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లోను, ప్రాచీన చైనాలోను యినప పారల్లాంటి వస్తువులు మనీగా చెలామణీ అయ్యాయి.

చైనా అక్షరాలు మనకు చాలా వింతగా కనిపిస్తాయి. ఆ అక్షరాలు పుట్టుకకు మూలం, సముద్రంలో దొరికే గవ్వలని తెలిస్తే మనం ఆశ్చర్యపోతాం. అవును చైనా లిపి, గవ్వల ఆకారంలోంచే డెవలప్ చేశారు. దానికి కారణం 3500 క్రితం చైనా ప్రజల డబ్బు గవ్వలు కావడమే అలాగే పదవ శతాబ్దల దగ్గర్నించి 18 అ శతాబ్దం వరకూ ఆఫ్రికా, థాయ్‌లాండ్, భారత దేశంలోని కొన్ని ప్రాంతంలో గవ్వల్నే డబ్బుగా వాడేవారని తెలిస్తే మనం అశ్చర్యపోతాం.

15వ శతాబ్దల నుంచి 1948 వరకూ దక్షిణాఫ్రికాలోరాగి గింగులు డబ్బుగా చెలామణి అయితే, పసిపిక్ సముద్ర ప్రాంతంలోని శాంతక్రజ్ ప్రజలు పక్షి ఈకల్ని డబ్బుగా వాడేవారు. పక్షి ఈకలు ఎంత పెద్దవైతే అంత విలువ వుండేది. అలాగే నార్త్ అమెరికాలోను, ఇండియాలోనూ కొన్ని ప్రాంతాల్లో పూసల్ని డబ్బుగా వాడేవారు.

అధునిక చరిత్రలో మొట్టమొదటిసారిగా నాణాలు క్రీస్తుపూర్వం 7వ శతాబ్దంలో టర్కీ దేశంలో లిడియా రాజ్యంలో ప్రవేశపెట్టబడ్డాయి. లోహాలు, నాణాలుగా రూపు మాపడం అదే ప్రథమం. ఆ నాణాలు వేర్వేరు బరువుల్లో వుండేవి. ఆ బరువుల్ని సూచించేందుకు వాటిమీద బొమ్మలుండేవి. ఆ నాణాలు తయారుచేసే పద్ధతిని మీటింగ్ అంటారు "లిడియన్ రాజులు తమ నాణాలపై సింహపు తలను గుర్తుగా ముద్రించేవారు" "లిడియన్ రాజులు తమ నాణాలపై సింహపు తలను గుర్తుగా ముద్రించేవారు" ఆ తర్వాత ఈ నాణాలు లిడియా నుంచి యూరప్‌కు, యూరప్ నుంచి రష్యా, ఇటలీ, చైనా, థాయ్‌లాండ్, జపాన్‌ల్లోకి ప్రవేశించాయి. ఆయా దేశాలు, తమ తమ నాణాలు తయారీలో రకరకాల పద్ధతుల్ని అనుసరించాయి. లిడియా గుండ్రంగా, కోలగా నాణాలు తయారుచేస్తే, రోమ్స్‌లో పర్స్ సైజులో ఏనుగుబొమ్మలతో నాణాలుండేవి. పార, కత్తి, రింగు సైజులలో నాణాలు రాగా, జపాన్‌లో 12-19 శతాబ్దాల మధ్య ఏర్పడిన మిలటరీ పాలనకు గుర్తుగా షోగన్స్ బొమ్మల నాణాలు, ఏర్పడ్డాయి. ఇవ్వనీ ప్రపంచ చరిత్రలో మొట్టమొదటి నాణాలు.

డబ్బుగా కాగితం:

బ్యాంకునోట్లు, డాక్యుమెంట్ల రూపంలో డబ్బు చలామణీ కావడం

పదవ శతాబ్దంలో చైనాలో ప్రారంభమైంది. 11 వ శతాబ్దంలో చైనా ప్రభుత్వం ముద్రించిన రసీదులు డబ్బుగా చలామణిలోకి వచ్చింది. ఈ పేపర్‌మనీని యివ్వడానికి చైనాలో అప్పట్లో దేవాలయాలు బ్యాంకులుగా పని చేసేవి.

మొట్టమొదట 1665 లో మని అర్డర్ అనే ఇప్పటికి పద్దతి లండన్‌లో మొట్టమొదటి సారిగా ప్రారంభమైంది జాన్ లెవీన్ అనే వ్యక్తి, తన సేవకుడికి యాభై పౌండ్లు ఇమ్మని మోరిసే క్లీటన్ అనే వ్యాపారస్తులకు ఉత్తరం రాయడం జరిగింది. ఆ ఉత్తరం ఆధారంగా ఆ సేవకుడు ఆ యాభైపౌండ్లనూ పొందాడు. ఈ పద్ధతే రకరకాలుగా మారి మని అర్డర్ పద్ధతికి దారి తీసింది.

మొట్ట మొదటిసారిగా 1661లో నాణాల కొరత కారణంగా స్వీడన్ స్టాక్‌హోం బ్యాంక్ 100 డాలర్ల విలువతో ప్రింట్ పేపర్‌ని తయారు చేయడం జరిగింది. కరెన్సీ ముద్రణ చరిత్ర యిల ప్రారంభమైంది. ఆ తర్వాత 1605లో అదే సంవత్సరంలో జోర్గాన్ ధోర్ మోహ్‌లెన్ అనే వ్యాపారి ముద్రించిన నోట్లను డబ్బుగా ప్రచారంలోకి తెచ్చాడు.

ఫ్రాన్స్‌లో జాన్‌లా అనే వ్యక్తి పేపర్ మనీకి అద్యుడే కాక, 1718 లో పారిస్ ఒక బ్యాంక్‌ని ఏర్పాటు చేసి, బ్యాంకింగ్ వ్యవస్థకు శ్రీకారం చుట్టాడు. 17 వ శతాబ్దంలో పేపర్‌మనీ బ్రిటన్‌లోకి రాగా, 1786లో ఇటలీ లోకి, తర్వాత్తతర్వాత అన్ని దేశాలకు పాకిపోయింది. మొట్టమొదటి కమర్షియల్ బ్యాంక్స్ పేపర్‌మనీని వాడడం హాంకాంగ్‌లో 1954లో ప్రారంభమైంది. ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా పేపర్‌మనీతో పాటు నాణాల వాడకం కూడా

హెచ్చింది. వింత వింత డిజైన్లతో, నాణాలు తయారుకొచ్చాయి. అలాగే బ్యాంకు నోట్లు(కరెన్సీనోట్లు) తయారయ్యాయి అదే సమయంలో ఫాల్స్ బ్యాంకునోట్లు, నాణాలు కూడా మర్కెట్లోకొచ్చాయి. 1835లో మొట్టమొదటి ఫోర్జరీనోటు బ్యాంక్ ఆఫ్ రోమ్ లో బయటపడడం ఆశ్చర్యకర విషయం-

16 వ శతాబ్దంలో వ్యాపారానికి మూలకేంద్రంగా అధునిక కరెన్సీని గుర్తించడం జరిగింది.

అలాగే యుద్ధాలు కూడా ఆయా దేశాల్లోని యువకులకు, డబ్బు ఎర చూపి, సైనికులుగా మార్చి శత్రుదేశాలపై దండయాత్రకు పంపడంలో పాటు, యుద్ధంలో గెలిచిన సైనికులకు డబ్బును బహుమతిగా ఇవ్వడం కూడా ప్రారంభమైంది.

రాయిగానూ, రప్పగానూ మొదలైన మనీ, ప్రపంచ వ్యాపార వ్యవస్థకు, మానవ జీవన కేంద్రానికి మూలం కావడానికి అట్టే సమయం పట్టలేదు డబ్బుకోసం, సముద్రంలో పయనించే నౌకలమీద దోపిడీలు ప్రారంభమయ్యాయి. డబ్బుమీద, బంగారుమ్మీద పెరిగిన వ్యామోహం, యుద్ధాల వరకూ వెళ్ళడం ప్రారంభించింది.

బంగారం మీద పెరిగిన వ్యామోహానికి అప్పటికి యిప్పటికీ ఏకైక ఉదాహరణ కింగ్ మిడాస్ కథ

కింగ్ మిడాస్ శక్తికి మెచ్చి దేవతలు ప్రత్యక్షణ అయ్యారు. వరంకోరుకొమ్మని అడిగారు తను స్పృశించిన ప్రతి వస్తువూ బంగారం కావాలని కోరుకున్నాడు మిడాస్ రాజు దేవతలు అనుగ్రహించారు. కానీ రాజు సంతోషం, దు:ఖంగా మారడానికి అట్టే సమయం పట్టలేదు. తను తినే ఆహారం, పానీయం అన్నీ బంగారమైపోయాయి. దాంతో పాటు మిడాస్, కుమార్తె కూడా స్వర్ణ ప్రతిమ అయిపోయింది. చివరకు ఆ రాజుకు దు:ఖమే మిగిలింది.

అలాగే ప్రపంచంలో మొదటి నమ్మకద్రోహం ఈ డబ్బువల్లే జరిగింది. ముప్పై వెండి నాణాలకోసం ఏసుక్రీస్తు ప్రియ శిష్యుడైన జుడాస్, క్రీస్తు గురించి విలువైన సమాచారాన్ని శత్రువుల కందించాడు. క్రీస్తు మరణానికి కారకుడయ్యాడు.

అలాగే ప్రేమ, మమతలకు కూడా, బంగారు నాణాల గుర్తులుగా బ్రిటన్‌లో. అమెరికాలోనూ కొన్నాళ్ళ క్రితం చలామణిలో వున్నాయి. ఇద్దరు ప్రేమికులు తమ ప్రేమకు గుర్తుగా, బంగారు నాణాలపై తమ పేర్లను ముద్రించుకుని, ఒకరినొకరు బహుమతిగా యిచ్చుకునేవారు. అలాగే చావుకు కూడా. ఒక వ్య క్తి చనిపోయిన సందర్భంగా ఆ వ్య క్తి పేరుతో నాణాలు విడుదల చేయడం ఒక సంప్రదాయంగా మారింది.

వివిధ లోహాల నాణాల్ని బంగారు నాణాలు శాసిస్తుంటే, బంగారు నాణాల్ని, కాగితపు నోటు శాసిస్తోంది. రాన్రానూ డబ్బు వినిమయంలో చెక్కులు ప్రవేశించాయి. అందులోనూ ప్లాస్టిక్ బ్యాంక్ కార్డులు.

1970లో ఒక పత్రికలో ఒక వ్యాసం రాసిన ఒక రచయిత, తన పారితోషికాన్ని, ఒక బ్రతికున్న ఆవు చర్మంమీద రాసి పంపగా అదే చెక్కుగా, దాన్ని డబ్బుగా మార్చుకున్నాడా రచయిత.

ఇప్పటివరకూ మనకు తెల్సిన బ్యాంక్ కార్డ్లు, ప్లాస్టిక్ కార్డ్లు, ఇటీవల ఫ్రాన్స్‌లో స్మార్డ్ కార్డులొచ్చాయి. మైక్రోస్కోపిక్ కంప్యూటర్ కార్డులు ఈ కార్డుల్లోనే వున్న చిన్న కంప్యూటర్లో, ఆకస్టమర్ డబ్బుకు సంబందించిన ఎకౌంట్స్ వుంటాయి. ట్రాన్ జాక్షన్ వివరాలుంటాయి.

టెలిఫోన్ కార్డులు, ఛార్జ్ కార్డులు కూడా అభివృద్ధి చెందిన దేశాల్లో వున్నాయి. టెలిఫోన్ కార్డులకు సంబంధించి, మనం నిర్ధేశించిన మొత్తం ఆ డిపార్టుమెంటుకు కడతాం ఆ డిపార్టుమెంటు మనకు టెలిఫోన్ కార్డు ఇస్తుంది. ఆకార్డుద్వారా ఏ పబ్లిక్ టెలిఫోను బూత్ దగ్గర్నిం చైనా మనం టెలిఫోను చేసుకోవచ్చు.

క్రెడిట్ కంపెనీలు, షాప్స్ యిచ్చే కార్డులు ఛార్జ్ కార్డ్లు, మొదలు మనం ఎక్కడైనా మనకు అవసరమైన సరుకుల్ని కొంటాం. ఆ తర్వాత నగదు రూపంలోగానీ, చెక్ రూపంలోగానీ ఆ మొత్తాన్ని చెల్లించే సదుపాయం ఈ కార్డు మనకిస్తుంది.

భవిష్యత్తులో డబ్బు:

కంప్యూటర్ ద్వారా, డబ్బు వినియోగం విషయంలో యిప్పటికీ అనేక దేశాలలో పరిశోధనలు కొనసాగుతున్నాయి. మన దగ్గర ఒక కాలిక్యులేటరు, ఒక కీ బోర్డు వుంటే చాలును

మనకు కావల్సిన కరెన్సీ మనకు వెంటనే అందుతుంది. ఆ కరెన్సీకి సంబంధించిన ఇన్ఫర్మేషన్ ఆ కాలిక్యులేటర్లో చిప్స్ రూపంగా వుంటుందని పరిశోధకులంటున్నారు.

ఇదెలా సాధ్యం! సాధ్యమే అంటున్నారు శాస్త్రవేత్తలు చూద్దాం. మానవ శక్తినీ, శాస్త్రవిజ్ఞానాన్నీ మనం అంచనా వెయ్యలేం ......." జోక్రిట్ వుపన్యాసం ముగిసింది.

చాలా సేపు కూర్చున్నాడు సిద్ధార్థ.

ప్రపంచలో డబ్బు........బిజినెస్ ఈ రెండేనా వున్నది. నిజానికి వున్నది ఒకటే.......

అదే డబ్బు.......దానిచుట్టూ తిరిగేదే బిజినెస్......వి.సి.ఆర్ ఆపేసి రూమ్లోంచి బయటకొచ్చి, మేడమెట్లు దిగి, క్రిందకొచ్చాడు.

గార్డెన్లోకి అడుగుపెట్టాడు. దట్టంగా పెరిగిన చెట్లమధ్య నడుస్తున్నాడు సిద్ధార్థ.

దూరంగా హిమాలయాల మీద నుంచి వస్తున్న మబ్బులు రాజహంస రెక్కల్లా వున్నాయి. బిల్డింగ్కి చాలా దూరంగా వచ్చేశాడు. ఆ బిల్డింగ్లోంచి బయటపడాలని చాలా రోజుల్నుంచి అనుకుంటున్నాడు సిద్ధార్థ.

బిల్డింగ్ బయటా ఏం వుందో తెల్సుకోవాలని వుంది. సిద్ధార్థకి. మనుషుల్ని చూడాలని వుంది, వాళ్ళెలా బ్రతుకుతారో చూడాలని వుంది.

కానీ తనకి, ఆ వూరుకి మధ్య ఎత్తయిన గోడలు......సెక్యూరిటీ గోడలు.....

అవును-

తన తండ్రి తననింత కట్టుదిట్టమైన వంటరి ప్రపంచంలో ఎందుకు పెంచుతున్నాడు? అతనిలో ఇలాంటి ఆలోచన కలగడం యిది మొదటిసారి కాదు.

తననెవరైనా చంపేస్తారని తండ్రికి భయమా!

పూర్వం మహారాజులు కోటల్లోనే తమ పిల్లలు వుంటే, వంటరి తనంతో పాడైపోతారని, గురుకుల విద్యాభ్యాసానికి పంపేవాళ్ళు మారువేశంలో దేశాటనకు పంపేవారు.

కానీ సైంటిఫిక్ ప్రపంచంలో విధ్యా విధానం మారింది. దిసీజ్ బిజినెస్ సోలిటరీ కన్ఫైన్మెంట్.......ఇలాంటి పరిస్థితుల్లో నే తన తండ్రిని తన తాత పెంచాడా? తండ్రినోటి వెంట తన తాత పేరును ఎప్పుడూ వినలేదు చిత్రం! తల్లి పేరును కూడా వినలేదు.

తల్లి పేరుగానీ, తల్లి రూపంగానీ సిద్ధార్థకు తెలీదు. ఈ రోబోట్మనుషుల్ని తప్ప, తను మామూలు మనుషుల్ని చూడటానికి వీలులేదా?

నడుస్తూ నడుస్తూ ఆగిపోయాడు సిద్ధార్థ.

దూరంగా ఓ చెట్టు దగ్గర చెట్టుకి నీరు పోస్తూ ఒక వృద్ధుడు అతడికి డెబ్బైఏళ్ళుంటాయి. పంజాబీ-

తనలో తను ఏదో మాట్లాడుకుంటూ, చెట్టుకి నీళ్ళు పోస్తూ అడుగుల చప్పుడికి తల తిప్పి చూశాడు.

ఎందుకో తుళ్ళిపడ్డాడతను ఆ పంజాబీ పేరు రఘువీర్ సింగ్. వైపు చూసి లేచి నిలబడ్డాడు.

“మిస్టర్ సిద్ధార్థ! మీరెందుకిక్కడ కొచ్చారు.......ప్లీజ్ గో బ్యాక్.........వెళ్ళిపోండి” లేచి వినయంగా చెప్పాడు రఘువీర్.

“నేనడిగే ప్రశ్నలకు జవాబు చెప్తావా? నేను లోనికి వెళ్ళిపోతాను ఆరేళ్ళ కుర్రాడు తల్లిని అడిగినట్టుగా వుందా ప్రశ్న.

ఖరీదైన ఈవెనింగ్ డ్రెస్‌లో మిలమిల మెరిసిపోతున్నాడు సిద్దార్థ .

“అడగండి.”

“ఈ బిల్డింగ్‌లో అందరూ మగ వ్యక్తులే తప్ప, ఒక్క అడమనిషి కూడా ఎందుకు లేదు?

ఇక్కడ పనిచేసే స్టాఫ్ ఎవరికీ పెళ్ళిళ్ళు కాలేదా? నీకు పెళ్ళయిందా? నీభార్యా, పిల్లలు ఎక్కడున్నారు?” అమాయకంగా అడిగాడు సిద్దార్థ.

మరో కొన్ని నిమిషాల్లో సిద్ధార్థ బిల్డింగ్‌లో లేడనే విషయం తెలుస్తోంది. సెక్యూరిటీ స్టాఫ్ వెతకడం ప్రారంభిస్తారు. సిద్ధార్థతో తనని చూస్తే ........వెంటనే జవాబు చెప్పేసి, పంపేయడం మంచిది అనిపించింది అతనికి-

“అది......మీ డాడీ.....అంటే చీఫ్ మహంత విధించిన అర్డర్. ఇక్కడ పనిచేసే స్టాఫ్ కద్దుకల్ ప్రాంతంలో వుంటారు. స్టాఫ్‌కి సంబంధించిన స్త్రీలెవరూ ఇక్కడకు రావడానికి వీళ్ళేదు.”

“నీకు పెళ్ళయిందా?” మళ్ళీ అడిగాడు అతను.

“అయింది బాబూ! భార్య చనిపోయింది. ఒక్కగానొక్క కూతురువుంది.

“ఏం చేస్తుంది? ఎం.బి.ఏ. చదివిందా నాలా?” ఉత్సాహంగా అడిగాడు సిద్ధార్థ.

“ప్రపంచంలో వున్న వాళ్ళందరూ మీలా ఎం.బి. ఏలు చదవలేరు బాబూ! తగ్రీహ బస్టాండ్ దగ్గర మిర్చీ షాపు నడుపుతోంది బాబూ! ” గబగబా ముందుకు వెళ్ళిపోతూ అన్నాడు రఘువీర్.

“నీ కూతురు పేరు?” అడిగాడు అతను.

“అరతీదేవి” ముందుకెళ్ళి పోతున్న రఘువీర్ వైపు చూస్తూ..........

వెనక్కొస్తున్న సిద్ధార్థ మనసులో తగ్రీహ బస్టాండ్, మిర్చీ షాపు, ఆరతి........ ఈ మూడు పేర్లే కదలాడుతున్నాయి.

పరధ్యానంగా అడుగులు వేస్తున్న అతను అడుగుల చప్పుడికి తల ప్రక్కకు తిప్పి చూశాడు.

సెక్యూరిటీ చీఫ్ ప్రభాకర్‌దేవ్. సెల్యూట్ చేసి చెప్పాడు-

“అనంతమూర్తి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది సర్.”

“ఏంటట?”

“ఇంకో ఇరవై నాలుగు గంటల తర్వాత కానీ ఆయన రాలేడట.........షెడ్యూల్ తప్పకుండా మీ ప్రోగ్రామ్సు జరుగుతున్నాయో లేదో నన్ను చూసుకోమన్నాడు.”

“అయితే చూసుకోండి” చికాగ్గా అనేసి ముందుకు నడిచాడు సిద్ధార్థ

“అరగంటలో మీరు బ్యాండ్ మింటన్ కోర్టుకు కావాలి సర్! తరువాత స్విమ్మింగ్” తన చేతిలో వున్న కంప్యూటర్ షీట్ వైపు చూస్తూ చెప్తున్నాడు ప్రభాకర్‌దేవ్.

పాలరాతి శిల్పంలా ముందుకెళ్ళిపోయాడు సిద్ధార్థ.

* * * * * * * *

నిశాంత కళ్ళు పెద్దవి చేసుకుని టీవీ స్క్రీన్ వైపు చూస్తోంది. నిశాంత ముఖంలోకి దీర్ఘంగా చూస్తున్నాడు దేశ్‌ముఖ్.

టీవీ స్క్రీన్ మీద మొదట గట్లు, చెట్లు, పుట్టలు, మట్టిరోడ్లు..........ఆ తరువాత శిధిల దేవాలయం ప్రత్యక్ష మైంది.

“ఇది మా వూరే! ఇది మా గంగిరెడ్డి పల్లే” ఎక్సైట్ అవుతూ అంది నిశాంత.

దేశ్‌ముఖ్ నవ్వాడు.

ఆ రోడ్డునీ, పొలాల్నీ, ఇళ్ళనీ, వాకిళ్ళనీ, ఎండిపోయిన చెరువుల్నీ మనుషుల్నీ అన్నింటినీ గుర్తుపట్టింది నిశాంత.

ఆ గుడిసెల్లో తమగుడిసె కనబడుతుందే మోనని ఆశతో చూసింది

అప్పుడామెకు ఆకస్మాత్తుగా ఓ విషయం జ్ఞాపకానికొచ్చింది.

“మా నాన్న..........మానాన్న కనిపిస్తాడా?” అమాయకంగా అడిగింది నిశాంత.

“కన్పించడు” రిమోట్ కంట్రోల్లో ఆఫ్ బటన్‌ని ప్రెస్ చేస్తూ అన్నాడు దేశ్‌ముఖ్.

“నాది గంగిరెడ్డిపల్లి అని మీకెలా తెలుసు? ఈ క్యాసెట్ ఎవరు తీశారు? మా నాన్న ఎందుకు కన్పించడు?” గబగబా ప్రశ్నలు వేసింది ఆమె.

దేశ్‌ముఖ్ నవ్వాడు-

“నేను మనిషి ఆలోచనకన్నా ముందుంటాను. కాలానికి నాకు ఒకటె తేడా అది పరుగెడుతుంది. నేను నడుస్తాను” చెప్పాడతను.

“మా వూరు క్యాసెట్‌ని ఎందుకి చూపించారు?” నిశాంత అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పలేదు అతను.

రెండు నిమిషాలు ఇద్దరి మధ్యా నిశ్శబ్దం.

“రెండు నెలల క్రితం రెడ్‌లైట్ ఏరియాకి అమ్మకానికొచ్చిన నువ్వు ఒక మామూలు ఆడపిల్లవు......ఇప్పుడు దొరికిన అవకాశాన్ని వుపయోగించుకుని నిన్ను నువ్వు తీర్చిదిద్దుకున్న నిశాంతవు........మధనం లేనిదే మనిషి డెవలప్ కాలేడు......నీలో నన్ను ఎట్రాక్ట్ చేసిన ఫస్టు పాయింట్. అదే ..........అందుకే” ఆగిపోయాడు దేశ్‌ముఖ్.

"ప్రాబ్లమా!" అసక్తిగా అడిగింది ఆమె.

"అవును! మంచి, నిజం, అబద్ధం, దుర్మార్గం, ప్రేమ స్వార్థం, ఆత్మీయత ఇవ్వెప్పుడూ మనిషిని టెస్ట్ చేస్తూనే వుంటాయి.......అనుభవం కొలబద్దంలోంచి ప్రపంచాన్ని అంచనా వేసే మనిషి, ఆ అనుభవం కన్నా గొప్ప విషయం వుందనే సంగతి తెలీదు" సిరియస్‌గా అన్నాడు దేశ్‌ముఖ్.

"అనుభవం కన్నా గొప్ప విషయం వుందా?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది ఆమె.

"అవును నిశాంతా! అనుభవానికి అందని గొప్ప విషయం వుంది.

బాగా ఆలోచించి చెప్పు......దిసీజ్ ఎ టెస్ట్ ఫర్ యూ .......నీకే కాదు.......... వ్య క్తిత్వంతో ఎదగాలనుకున్న ప్రతి వ్య క్తికీ ఇదో టెస్ట్ ........." చెప్పడం ప్రారంభించాడు దేశ్‌ముఖ్.

* * * * * * * * * * *

ఆంధ్రదేశంలోని అతి సాధారణమైన ఒక కుగ్రామం ఆ గ్రామం మొదట్లో రావిచెట్టు కింద రచ్చబండ మీద కొంతమంది వ్యక్తులు కూర్చున్నారు.

చుట్టూ జనం గుమిగూడి వున్నారు

ఆ జనం దృష్టి ముగ్గురు వ్యక్తుల మీద కేంద్రీకృతమై వుంది.

"చూడు సుబ్బడూ........నువ్వు నా దగ్గర బాకీ తీసుకున్న విషయం అందరికీ తెలుసు. ఏళ్ళు గడుస్తున్న నువ్వు ఒక్క చిల్లి ఏగాణీ కూడా  ఇవ్వని విషయం అందరికీ తెలుసు ఇవ్వడానికి నీ దగ్గర సెంటు